కర్నూలు । నంద్యాల
వార్త
15 జూలై 2025 మంగళవారం పేజీలు 4

## రైతులకు సహాయపడడానికే డ్రోన్లు -ఎమ్మెల్యే



**నందికొట్కూరు, జూలై 14, ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయంలో సహాయపడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్లను 80శాతం సబ్సిడితో రైతు గ్రూపులకు అంధించడం జరుగుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం స్తానిక మార్కెట్‌యార్డులో నందికొట్కూరు డివిజన్ స్థాయిలో సబ్సిడిపై డ్రోన్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, టిడిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం సబ్సిడితో అంధిస్తున్న డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారి చేయడం, విత్తనాలు వేయడం సులభమవుతుందని, కూలీల కొరతను అధిక మించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పని చేయవచ్చునని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒక డ్రోన్ ధర రూ.9.80 లక్షలు కాగా బ్యాంక్ ఋణం ద్వారా రూ.4.90 లక్షలకు ఇస్తారని, రైతులు రూ.4.90లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ప్రభుత్వం రూ.7.84 లక్షలు తిరిగి ఇస్తుందన్నారు. డ్రోన్ల కోసం అయిదు మంది రైతులు గ్రూపుగా ఉవండాలని అందులో ఒకరు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతు పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, కూలీలకు వందల్లో ఖర్చు అవుతుందని, అదే డ్రోన్ల ద్వారా అమయితే 4 నిమిసాల్లో పూర్తి చేయవచ్చునని కావున ఇది రైతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి దరఖాస్తు చేసుకొంటే జిల్లా కలెక్టర్ అనుమతితో మరిన్ని డ్రోన్లను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ప్రస్తుతం నందికొట్కూరుకు రెండు, జూపాడుబంగ్లా మండలానికి ఒకటి మంజూరు అయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, పరమేశ్వర్‌రెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి, మోహాన్‌రెడ్డి, దేవర్ల మురళీ, రమేష్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

: పెండింగ్ లో లేకుండా చూడాలి జిల్లా కలెక్టర్



**కర్నూలు, జూలై 14, ప్రభాతవార్త :** అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 21 రోజుల నుండి 2 అర్జీలు, కల్లూరు తహసిల్దార్ లాగిన్ లో 3 అర్జీలు, సర్వ శిక్ష అభియాన్, పిఓ వద్ద 19 రోజుల నుండి 1 అర్జీ, దేవాదాయ శాఖ, డిప్యూటీ కమిషనర్ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, ఉద్యానవన శాఖ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, పంచాయతీ రాజ్ ఎస్ఈ వ ద్ద7 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు..లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, పెండింగ్ లో ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలొచ్చినా..వదలని కాడి..!

"కౌలురైతులు రుణపాశంలో చిక్కుకుని విలవిలలాడుతున్నారు.. బ్యాంకులు వ్యవసాయానికి అవసరమైన రుణాన్ని అందించాల్సి ఉంది.. కానీ రుణాలన్నీ పేపర్ మీదకే పరిమితమవుతున్నాయి.. ఒక్కసారి తీసుకున్న పంట రుణాలకు సంబందించి కౌలురైతులకు ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన రుణాలను బ్యాంకులు పాత రుణాన్నే తిరిగి రాస్తూ వాటినే కొత్తగా ఇచ్చినట్లు చూపిస్తుండడంతో వ్యవసాయంపై మక్కువతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అధిక అప్పుల పాలవుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తీవ్ర పంటనష్టం వాటిల్లినప్పుడు ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేతులెస్తుండడంతో అప్పుల పాలై బల వన్మరణాలకు పాల్పడుతూ కుటుంబాలు రోడ్ల పాలవుతున్నాయి"..

**రుణపాశంతో కౌలురైతు ఎక్కుతున్న పాడి..!**

- రుణ'పాశం'లో కౌలురైతు..
- బ్యాంకులో రుణాలు పేపర్‌కే పరిమితం..
- ప్రభుత్వ పరిహారానికి అలవిమాలిన నిబంధనలు..
- ప్రకృతి వైపరీత్యాలు..తెగుళ్లతో పంటలు నష్టం..
- క్షేత్రస్థాయిలో వడ్డీ వ్యాపారులే కౌలురైతుకు దిక్కు..
- బీమా, నష్టపరిహారం, మద్దతు ధర అన్నీ ఎండమావులే..
- అప్పుల పాలై వాటిని తీర్చలేక బలవన్మరణాలు..
- మౌనంగా రోధిస్తున్న కౌలురైతు..



• వివరాలు 2లో



**కోసిగి, జూలై 14, ప్రభాతవార్త** పొలాన్నే నమ్ముకుని, సేద్యం చేస్తూ బతుకీడిస్తూ.. కష్టపడి పనిచేస్తున్న కౌలురైతులకు వ్యవసాయం కలిసిరాక ప్రభుత్వం నుంచి కొంత సాయం ఆశిస్తున్నారు..కూలీలుగా పనిచేసిన చోటే కౌలుదారులుగా మారి నేలతల్లినే నమ్ముకుని గంపెడాశలతో బతుకు పోరాటం చేస్తున్న కౌలురైతు.. ఎన్ని కష్టాలొచ్చినా కాడిని వదిలేయకుండా సేద్యం చేస్తున్నారు.. వ్యవసాయంలో నష్టాలు వస్తుండడంతో ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందకపోవడంతో కడకు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ లోకం విడిచి వెళ్లిపోతున్నారు.. కష్టనష్టాలకు విపత్తులకు వెరవకుండా అలుపెరగని పోరాటం చేసి చివరికి అప్పులు మాత్రమే మిగలడంతో వారికి సమాధానం చెప్పలేక ఆత్మాభిమానం చంపుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు

**కర్నూలు జిల్లాలోని పలువురు కౌలురైతులు:** అర్థంతరంగా తనువు చాలిస్తున్న వారిలో అత్యాధికులు కౌలురైతులే ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.. ప్రభుత్వం రకరకాల కొర్రీలతో వారికి అందే పరిహారానికి కూడా గండి కొడుతోంది.. గడిచిన రెండు సంవత్సరాలలో అన్నదాతల ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి.. వారిలో యువ కౌలురైతులు కూడా ఉండడం భవిష్యత్తులో సేద్యం కనుమరుగుకానుందనే సంకేతాలను సూచిస్తోంది.. దిద్దుబాటు చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలకు స్వాంతన చేకూర్చాల్సిన ప్రభుత్వం ఊరడింపు మాటలతో సరిపెడుతోంది.. రైతాంగంపై ప్రభుత్వ ఉదాసీనత ఇదే విధంగా కొనసాగితే ఈ ఆత్మహత్యలు వందల్లోకి చేరుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..కౌలురైతుల చావుతో దిక్కులేని వాళ్లయిన భార్యబిడ్డలకు అందించే సాయం విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండడం మరింత విచారకరం.. రైతుల మరణాలకు.. అధికారిక లెక్కలకు పొంతనే ఉండడం లేదు.. నమోదయిన వారి విషయంలో ప్రభుత్వం అందించే సాయానికి కూడా యక్షప్రశ్నలు వేస్తూ వారి కుటుంబ సభ్యులను మరింత వేదనకు గురిచేస్తోంది..

## టీబి వ్యాధి పై.. అవగాహన పెంపొందించుకోవాలి

: ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి జూలై 15 : ప్రభాతవార్త :** టీబి వ్యాది పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు రూరల్ మండలం లోని పంచలింగాల గ్రామంలో నిర్వహించిన జాతీయ టీబి నిర్మూలన కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం టీబి వ్యాధి గ్రస్థులకు ఎంపీ బస్తిపాటి నాగరాజు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుంటున్నా యన్నారు... వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అది పక్క వారిని కూడా కబళిస్తుందన్నారు...సరైన జాగ్రత్తలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందు వాడితే వ్యాధిని నిర్మూలించవచ్చని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు... ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, జిల్లా క్షయ అధికారి డాక్టర్.మల్లికార్జున , ఎం.పీ.హెచ్.సీ.ఓ మక్బుల్ సాహెబ్ మరియు గ్రామం టిడిపి నాయకులు కృష్ణ యాదవ్ , రఫీక్ తదితరులు పాల్గొన్నారు..






## నా పొలంలో అక్రమ కట్టడాలను.. నిలిపివేయండి మహా ప్రభో..!

: పురపాలక సంఘంలో ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు లేకుండానే ఎలా కడతారు
: అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చింది ఎవరు..
: అధికారులపై అక్రమార్కులపై అగ్రహం వ్యక్తం చేసిన రైతు బోయ శివన్న

**ఆత్మకూరు, జూలై14, ప్రభాతవార్త:** రోజు రోజుకు భూమి ధరలు మార్కెట్‌లో కోట్లలో పలకడంతో అక్రమార్కులు ఎద్దెచగా పొలాలను అక్రమించుకోని రైతుకు అన్ని రెవెన్యూ రికార్డులు ఉన్నా రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నా భూమిలో ఏకంగా అక్రమ కట్టడాలు కట్టడం ప్రారంభించారు. నా పొలంలో హద్దులు చూపించి అక్రమ కట్టడాలను నిలిపివేయండి మహ ప్రభో అంటూ రైతు బోయ శివన్న సోమవారం ఆత్మకూరు పురపాలక సంఘంలోని దుద్యాల రస్తా సమీపంలోని కొత్త ఈద్గా ఎదురుగా సర్వె నెంబరు 696లో బోయ శివన్న 1.10ఎకరాల భూమిని 2021 సంవత్సరంలో వెంకటస్వామి అనే రైతు దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఈ భూమిలో గత 3 సంవత్సరాల నుంచి అక్రమ కట్టడాలు నిలిపివేయాలని రెవెన్యూ అధికారులకు పురపాలక సంఘం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ఆధారాలు ఉండి నా పొలంలో కొందరు అక్రమార్కులు దౌర్జన్యంగా అక్రమ కట్టడాలు జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ పొలం కొత్తపల్లి మండలం జద్దువారి పల్లె గ్రామానికి చెందిన బేరి వెంకటస్వామి అనే వ్యక్తి దగ్గర గత 4 సంవత్సరాల క్రితం దాదాపు రూ.94.87లక్షలకు కొనుగోలు చేసుకోవడం జరిగిందని వివరించారు. కొందరు అక్రమార్కులు ఎన్నిసార్లు చెప్పిన మా మాట వినకుండా నా పొలంలో అక్రమకట్టడాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై ఆత్మకూరు రెవెన్యూ అధికారులకు, పురపాలక సంఘం అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాపొలంలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని వివరించారు. ఎలాంటి ల్యాండ్ కన్వర్షన్ లేకపోయిన ఇంటి పన్నుల పేరుతో కరెంట్ మీటర్లు తీసుకోని వచ్చి అధికారుల అనుమతులతోనే అక్రమ కట్టడాలు నా భూమిలో జరుగుతున్నాయని వివరించారు. అధికారులు నాకు న్యాయం చేయకపోతే నా దగ్గర ఉన్న అన్ని ఆధారాలతో హైకోర్టు ద్వారా న్యాయ పరిష్కారం చేసుకునే విదంగా ముందుకు వెళ్తానని శివన్న తమ ఆవేదన విలేకరుల ముందు వ్యక్తం చేశారు.



## మహిళా సాధికారతనే ప్రభుత్వ ధ్యేయం..!

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందు సాగుతున్న పాలన : ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల, జూలై 14, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళా సాధికారతే లక్ష్యంగా డ్వాక్ర మహిళాభివృద్దులుగా ఏర్పాటు చేసిన టిడిపి పార్టీ నేడు వాటి సాధికారత కోసం ఎన్నో రకాలుగా పథకాలు చేపడుతుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని గోర్‌మాన్‌కొండ తాండతో పాటు బేతంచెర్ల మున్సిపల్ పరిధిలోని 5, 6వార్డుల నందు ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనపై ప్రజాభిప్రాయసేకరణతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విభజనకు గురైన రాష్ట్రం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో విజన్ వున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎన్నోరకాలుగా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటునే అందుకు కావాల్సిన నైపుణ్యాభివృద్ధిని విద్యావ్యవస్థలో సంస్కరణలతో తీసుకురావడం జరుగుతుందన్నారు. మహిళల్లో స్వయం శక్తి సంమృద్ధిగా వచ్చేందుకు రక రకాలుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామనా న్నరు. పొదుపు మహిళలకు స్వయం ఉపాధితో పాటు వారి వారి నైపుణ్యాలను గుర్తించి ఆర్థికస్వాలంబన కలిగేలాగున శిక్షణలివ్వడం అందుకు కావాల్సిన ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే పొదుపు మహిళలకు సాంకేతికతను ఉపయోగించుకొని వారి వారి కార్యక్రమాలురూపొందించుకునేందుకు ట్యాబ్‌లను అందజేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమే ధ్యేయంగా కొనసాగుతున్న ప్రభుత్వం అన్నివేళల అందరికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముందుగా గోర్‌మాన్ కొండ తాండలో సుగాలిలు ఎమ్మెల్యేకు వారి సాంప్రదాయ పద్దతుల్లో ఘనస్వాగతం పలికారు. నృత్యాలతో అలరించారు. అలాగే ఏపీఎస్ఎఫ్ ప్రతినిధులు సురేంద్ర, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని అలాగే ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలల నిర్మాణాలు పూర్తిచేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి ఇచ్చారు. అలాగే మిగిలిన గ్రామాల్లో టిడిపి శ్రేణులు గజమాలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారుల. అయా కార్యక్రమాల్లో నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్, టిడిపి నాయకులు యల్ల నాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, ఎరుకలి చెరువు శివ, వర్ధన్‌రెడ్డి, లింగమయ్య, రవీంద్రనాయక్, జాకీర్ హుశేన్, అంజి, నాయకులు, కార్యకర్తలు,మెప్మా సిబ్బంది సూర్యనారాయణ, ఇద్రూస్, మహిళలు పాల్గొన్నారు.

## అనునిత్యం.. ప్రజాపక్షం..!

: పేదల సేవలో ఎమ్మెల్యే బుడ్డా..
: పార్టీ ఆదేశాలే శిరోధార్యం..
: క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే బలం



**ఆత్మకూరు, జులై 14 ( ప్రభాత వార్త ) :** అనునిత్యం ప్రజల కోసం తపించే ప్రజా నాయకుడు దొరకడం శ్రీశైల నియోజకవర్గ ప్రజల అదృష్టం.. తనును నమ్మి ఎన్నికల్లో గెలిపించిన నియోజకవర్గ ప్రజల కోసం రేయింబవళ్ల కష్టపడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. పేదల అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ముందుకు వెళ్తున్నారు.. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన 2014 19 హయాంలో శ్రీశైలం క్షేత్ర అభివృద్ధి, సిద్దాపురం ఎత్తిపోతల పథకం పూర్తి, ఆత్మకూరు మున్సిపాలిటీ లో నాన్ అమృత్ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరు సరఫరా పథకం మజూరు, పక్కా గృహాలు, పంట పొలాలకు ఆయకట్టు రోడ్లు, గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.22 కోట్లు, సబ్సిడీలో ట్రాక్టర్లు పంపిణీ, కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ లోన్లు వంటివి అందజేసి సుమారు 1500 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించారు. ఒక్క అవకాశం పేరుతో 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్ల పాలనలో శ్రీశైలం నియోజకవర్గం కబ్జాలు, దోపిడీలతో అభివృద్ధికి దూరమైంది. ప్రజల సంక్షేమం కోసం పాటు పడాల్సిన నాటి వైసీపీ నాయకులు ప్రజలను గాలి,నీరు, మట్టి తేడా లేకుండా పంచ భూతాలను తమ అక్రమ అర్జనకు పాల్పడ్డారు. మళ్ళీ ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీయే కూటమి తరఫున నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ప్రజలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డినీ అఖండ మెజార్టీతో గెలిపించడం తో ఎమ్మెల్యే బుడ్డా పై బాధ్యత మరింతగా పెరిగింది. నమ్మి తనను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా అనునిత్యం పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో ఏడాదిలోనే శ్రీశైలం నియోజకవర్గం కు రూ. 150 కోట్ల నిధులు సాధించారు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి. అంతే కాక రూ. 50 కోట్లతో శ్రీశైలంలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి, నిర్లక్ష్యానికి గురైన సిద్దాపురం ఎత్తిపోతల పథకానికి రూ.5 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.22 కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 కోట్లు వంటి అనేక పనులకు నిధులు మంజూరు చేయించారు.

## విచారణ జరిపి.. న్యాయం చేస్తాం

: పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 102 ఫిర్యాదులు.
: ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ.

**కర్నూలు, జూలై 14, ప్రభాతవార్త :** పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన అర్జీలను విచారించి తగిన న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్ పేర్కొన్నారు. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.



## ప్రసాదాల తయారిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి:ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు, జులై14, ప్రభాతవార్త** శ్రీశైల మల్లన్న దర్శనార్థం చవ్చే భక్తులు ప్రసాదాలను ఎంతో పవిత్ర భావంతో స్వీకరిస్తారని కావున ప్రసాదాల తయారిపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు స ష్టం చేసారు.కాగా సోమవారంనాడు పరిపాలన భవన మావేశ మందిరంలో అన్నిశాఖాధిపతులు,విబాగాల పర్యవేక్షకులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతీరోజు ఉండే ఆయా ప్రసాదాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.ఆయా ప్రసాదాలకు వాడే సరుకులన్నీ నాణ్యత నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అదే విదంగా అన్న ప్రసాదాలలోని వంటకాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అవసరమైన అని న్న చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్న ప్రసాదవితరణలో సమయపాలన పాటించడం కూడా తప్పనిసరిగా అన్నారు.అదే విధంగా క్షేత్రపరిదిలో పారిశుద్య నిర్వహణ పకడ్బందిగా ఉండాలన్నారు.పారిశుద్య పనులు ఎప్పటికప్పుడు జరుగుతుండలన్నారు. క్షేత్రసుందరికరణలో భాగంగా అవకాశం ఉన్నచోట్ల ల్యాండ్‌స్కేపింగ్ గార్డెనింగ్ అబివృద్ధి చేసేందుకు ప్రతిపాధనలు సిద్ధం చేయాలని ఉధ్యానవన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ ఆర్.రమణమ్మ,ఈఈలు పి.మురళీ బాలకృష్ణ, ఎం.నరసింహరెడ్డి,అన్నిశాఖల సహాయ కార్యనిర్వహణాధికారులు,విబాగాల పర్యవేక్షకులు సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

# 24గంటలో మీ సమస్యకు పరిస్కారము - బుగ్గరాముడు

**నంద్యాల, జూలై 14, ప్రభాతవార్తప్రతినిధి:**




రాష్ట్ర వ్యాప్తంగా తొలి అడుగు, సుపరిపాలనకార్యక్రమము తెలుగు దేశం పార్టీ మంత్రులు, శాసన సభ్యులు, కార్యకర్తలు చోట నాయ కులు ముమ్మరంగా ప్రచారము చేస్తున్నారు. చాలా చోట్లు పింఛను రాలేదని, తల్లికి వందనము రాలేని బియ్యం ఇవ్వటము లేదనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి అలాంటిదే నంద్యాలమున్సుపాల్టిలోని వైయస్ఆర్ నగరులో ఇద్దరు 70,80సంవత్సరాల మహిళలు ఇక్కడి పార్టి ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడుముందు సమస్యలు ఎకరువు పెట్టారు దీనితో మీ సమస్యలకు మంత్రి ఫరూక్ ద్వారా 24గంటలలో పరిస్కారరము చూపిస్తానని చెప్పారు. వివరాలోకి వెల్లితే నంద్యాల మున్సుపల్ పరిదిలోని వైయస్ఆఅ నగరులో పార్టి ఇంచార్జి తాడికొంగ బుగ్గరాముడు సుపరిపానలపై ఇంటికివెల్లితే పథకాలను విస్తృతంగా



విరామము లేకుండా చేస్తున్నారు. అందులో బాగంగా సోమవారము ఇంటింటకి వెల్లి పథకాల గురించి వివరిస్తుండగా 75 సంవత్సరాల వృద్ధ మహిళా ఫాతిమాబీ తనకు మూర్చ వ్యాది ఉందని తనకు స్థానిక డీలర్లు ఇంటికి వద్దకు వచ్చి రేషన్ ఇవ్వటము లేదన్నారు. అలాగే మహిళల ముత్తజాబీ 80సంవత్సరాలు మంచానికే పరిమితము అయిన కూడా డీలర్లు బియ్యం ఇంటి వద్దకు వచ్చి ఇవ్వడము లేని కావాలంటే ఇక్కడకు రావాలని బెదిరిస్తున్నాడని వాపోయారు. దీనికి స్పందించిన బుగ్గరాముడు వెంటనే తహశీలుదారు శ్రీనివాసలుకు పోన్ చేసి ఒక గంటలో ఇక్కడివృద్దమహిళలకు బియ్యం అందించాలని కోరగా సంబందిత రేషన్ కారుడు ద్వారా డీలరును వెంటనే అక్క డికు పంపుతానని చెప్పారు. అనంతరము అదే కాలనీలో సుపరి పాలనే వివరిస్తుండగా లక్ష్మదేవి అనే మహిళకు ఒక్కది ఒకే కూతురు కాని మాకు తల్లికి వందనము అందలేని వాపోయారు దీనితో వెంటనే సంబందిత అదికారులతో బుగ్గరాముడు చర్చించారు.అనంతము మరో ఇంటి వద్దకు చేరుకోగా అయ్యామాకు గ్యాస్ డబ్బులు పడటము లేదని వాపోయారు. వెంటనే సంబందిత అదికారులతో పోన్లో మాట్లాడారు మీకు త్వరలో ఉచిత బస్సు సౌకర్యము కల్పిస్తున్నామిన అలాగే రైతులు ఈ నెలలోనే అనంతరము సుఖీభవకింద రూ 7000 మీమీ ఖాతాల్లో జమ అవుతుందని రైతులకు చెప్పారు. ఇంకా వార్డులో ఏ సమస్య ఉన్న తాను ఉన్నానని మీకు అందుబాటులో ఉండి మంత్రి తరుపున మీ సమస్యలకు పరిస్కారము ,ఊపుతామని చెప్పారు.తాటికొండ మహేష్‌బాబు, చిన్నరాముడు ఉజార్‌భాష, ధనుంజయుడు శంఖరు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలి

**- సీపీఎం పార్టీ నాయకుల డిమాండ్**

**ఆదోనిటీగల్, జూలై14, ప్రభాతవార్త;**



స్మార్ట్ మీటర్లను వినియోగదారులకు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.ఎస్.రాధాకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ నాయకులు లక్ష్మన్న, లింగన్న, డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం ఆదోని పట్టణంలో విద్యుత్ వినియోగదారులతో కలిసి ర్యాలీగా విద్యుత్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. భవిష్యత్‌లో సెల్‌ఫోన్‌లకు, టీవీలకు రీచార్జి చేసుకునే విధానం వస్తుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఎండాకాలంలో ఒకరకంగానూ చలికాలంలో ఒకరకంగానూ విద్యుత్ చార్జీలు వసూలు చేసే విధానం వస్తుందన్నారు. ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందో ళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. సీపీఎం పార్టీ నాయకులు తిప్పన్న, ముక్కన్న, చిరంజీవి, మల్లయ్య, హనుమంతరెడ్డి, కృష్ణమూర్తి, నాగేంద్ర, తిక్కప్ప, గర్జప్ప, గోవిందు పాల్గొన్నారు.

## పి.కోటకొండ - బేతపల్లి వరకు రహదారిని నిర్మించాలని వినతి

**- కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించిన బీజేపీ నాయకులు**

**దేవనకొండ, జూలై14, ప్రభాతవార్త;**



దేవనకొండ మండలంలోని పి.కోటకొండ క్రాస్ నుంచి బేతపల్లి వరకు రహదారిని నిర్మించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాను సోమవారం కర్నూలులో బీజేపీ మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్‌కుమార్, సీనియర్ నాయకులు జంగం వీరయ్యలు కలిసి విన్నవించారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభు త్వాలు, ఎంతమంది పాలకులు మారినా గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు మాటలు వాగ్దానాలకే పరిమితమయ్యాయన్నారు. నిత్యం వ్యవసాయ ఆధారిత గ్రామాలు బేతపల్లి, బండపల్లి, చెల్లెలచెలిమల, గుండ్లకొండ, గుడిమిరాళ్ల, లక్కసాగరం రైతులు పండించే పంటలను మార్కెట్‌కు తరలించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రహదారిని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## మండలంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఇన్‌ఫెక్షన్ సర్‌ప్రైజ్ స్క్వాడ్

**- తెర్నెకల్‌లో రూ.25,13,700 విలువ గల స్టాకును నిలుపుదల చేసిన అధికారులు**

**దేవనకొండ, జూలై14, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన దేవనకొండతో పాటు మండ లంలోని తెర్నెకల్ గ్రామాల్లో విత్తన, పురుగు మందులు, ఫర్టిలైజర్ షాపులను ఇన్‌ఫెక్షన్ సర్‌ప్రైజ్ స్క్వాడ్ అధికారి కె.ఐ.సుదర్శన్‌రాజు, విజిలెన్స్ వి యు.వెంకటప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అనంతపురం నుంచి నేరుగా దేవనకొండ మండలానికి వచ్చి తనిఖీలు చేపట్టినట్లు వారు తెలిపారు. దేవనకొండలోని శ్రీ వెంకటసాయి ట్రేడర్స్ షాపుతో పాటు శ్రీసత్యసాయి ఏజెన్సీ షాపు, కిసాన్‌మాల్ షాపుల్లోని పురుగుమందులు, విత్తనాలను తనిఖీ చేసి బిల్ బుక్కులు, రిజిస్టర్‌లు, స్టాకు బోర్డు తనిఖీలు చేసినట్లు చెప్పారు. ప్రతి షాపు యజమాని బిల్ బుక్, స్టాకు వివరాలు, ఎమ్మార్పీ ధరల బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తెర్నెకల్‌లో శ్రీ మల్లికార్జున ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్‌లో రూ.25,13,700 విలువ గల నిల్వలను నిలుపుదల చేసినట్లు చెప్పారు. వీరి వెంట ఏఓ ఉషారాణి, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## బీసీ మహిళా ప్రజాప్రతినిధిపై టీడీపీ కార్యకర్తలు దాడి అమానుషం

**గోనెగండ్ల, జూలై 14, ప్రభాతవార్త :**



ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్మన్ హారిక,ఆమె భర్త రాము పై టీడీపీ కార్యకర్తలు దాడుకి పాల్పడటం అమానుషం అని నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మురళినాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ గుడివాడలో పార్టీ సమావేశంకు కారులో వెలుతున్న భార్య , భర్తలపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని వారన్నారు.బీసీల పార్టీ అని చెప్పుకునే టీడీపీ నాయకులు బీసీ మహిళ ప్రజా ప్రతినిధిపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని వారన్నారు.మహిళలకు భద్రత కల్పించడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇటీవల మహిళలపై రాష్ట్రంలో దాడులు పెరిగిపోయాయని ప్రజలు త్వరలోనే టీడీపీ కి తగిన బుద్ధి చెప్పేరోజు దగ్గరలోనే ఉందన్నారు. వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స నోడల్ అధికారి రఘు

**: అంటువ్యాధులు ప్రభలే సీజన్ జాగ్రత్తలు తీసుకోవాలి**

**గోనెగండ్ల, జూలై 14, ప్రభాతవార్త**



ప్రస్తుతం వర్షాలు కురిసే సీజన్ దీంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. కావున ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి రఘు కోరారు.సోమవారం మండల పరిధిలోని బైలుప్పల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు.రికార్డులను పరి శీలించారు. ప్రథమిక కేంద్రంలో ఏ మందులు ఉన్నాయి. ఎంత స్థాయిలో ఉన్నాయే తెలుసుకున్నారు.అనంతరం ప్రజలతో సమావేశం అయ్యారు.సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.సీజనల్ వ్యాధులైన డయోరియా,దోమల వలన వచ్చే మలేరియా,డెంగ్యూ జ్వరాలపై అవగాహన ఉండాలని కోరారు.ఇండ్ల పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని వారంలో ఒక్క రోజైన డ్రైడే పాటించాలని కోరారు.కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ఇండ్ల పరిసరాలలో టెంకాయిచిప్పలు,రబ్బురోళ్లు,ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లలో నీటిని నిలువ ఉంచరాదని కోరారు. స్థానిక సిబ్బంది దీప, హేమలత, ఆశావర్కర్లు లక్ష్మిదేవి, ఖలీల్ పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

**- విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి - సీపీఎం నాయకుల డిమాండ్**

**కౌతాళం, జూలై14, ప్రభాతవార్త;**

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కౌతాళంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నాయకులు ధర్నా చేప్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కె.మల్లయ్య, మండల కన్వీనర్ బి.ఈర్నన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పి స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై పెనుభారం మోపుతోందన్నారు. విద్యుస్‌సర్దుబాటు పేరుతో రూ.15 వేల కోట్ల ప్రజలపై భారం మోపడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లను, విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు రామలింగ, చిన్న మారయ్య, హనుమంతు, వీరేష్, శంకర్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలి

**- సీపీఎం పార్టీ నాయకుల డిమాండ్**

**ఆలూరు, జూలై14, ప్రభాతవార్త;**



స్మార్ట్ మీటర్లను వినియోగదారులకు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ జి ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం ఆలూరు పట్టణంలో గెస్ట్ హౌస్ నుంచి విద్యుత్ వినియోగదారులతో కలిసి ర్యాలీగా విద్యుత్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల ప్రజలపై భారం పడు తుందన్నారు. భవిష్యత్‌లో సెల్‌ఫోన్‌లకు, టీవీలకు రీచార్జి చేసుకునే విధానం వస్తుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఎండాకాలంలో ఒకరకంగానూ చలికాలంలో ఒకరకంగానూ విద్యుత్ చార్జీలు వసూలు చేసే విధానం వస్తుందన్నారు. ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో పెదఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. సీపీఎం పార్టీ మండల నాయకులు విఠల్, గోవర్ధన్, షేక్‌నబి, రాధమ్మ, గౌసియా, నాగరాజు, వీరేష్, శేఖర్, పరమేష్‌గౌడ్, చిప్పగిరి ఈరన్న, గోపాల్, జోగి దుర్గప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు మనీ, ఎర్రిస్వామి, చంద్ర, షబ్బీర్, చిప్పగిరి ఈరన్న, గోపాల్, మనీ, ఎర్రిస్వామి, చంద్ర పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతాం

**కర్నూలు, జూలై 14, ప్రభాతవార్తప్రతినిధి:**



సిపిఎం నాయకుల హెచ్చరిక రాష్ట్రంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం (డబల్ ఇంజనీర్ సర్కార్) ప్రజల ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని ఉపసంహ రించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడ తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు కర్నూల్ నగరంలోని స్థానిక విద్యుత్ సౌదా మందు వందలాదిమంది ప్రజలతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైఠాయింపు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల కంటే ముందు బాదుడే బాదుడు అని బ్యానర్ పట్టుకుని స్మార్ట్ మీటర్లు వస్తే ఈ సంవత్సరకాలంలో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో, సర్చ్ చార్జీలు పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకురావడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన విమర్శించారు. ఈ స్మార్ట్ మీటర్లకు తయారయ్యే ఖర్చు అంతా ప్రజలే భరించేలా సింగల్ ఫేస్ కైతే 8927 రూపాయలు, త్రీ ఫేస్కు అయితే 17,286 రూపాయలు ప్రజలే 93 నెలల్లో తన బిల్లుల ద్వారా చెల్లించాలని ఈ రకంగా ప్రజలకు తెలియకుండా ప్రజల నెత్తిమీద పదివేల నుంచి 17 దాకా భారాలు వేస్తున్నారని ఆయన తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వస్తే స్మార్ట్ మీటర్లు మేము పెట్టము అని చెప్పిన మాట ప్రకారం స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ప్రసంగిస్తూ సర్దుబాటు చార్జీలు సర్చార్జీల పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం వేయడం బూర్జ్వా పార్టీలకు నైజం అని అందుకోసమే ప్రజలు మేలుకోవాలని స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ప్రజలు రోడ్డుమీద బైఠాయించారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అలివేలమ్మ నగేష్ గురు శేఖర్ నగర నాయకులు విజయ్ నరసింహులు సుధాకరప్ప సాయి బాబా షరీఫ్ అబ్దుల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

## హామీలను మరిచిన కూటమి ప్రభుత్వం

**: కూటమి ప్రభుత్వంలో అస్త వ్యస్తలు పడుతున్న రైతన్నలు, ప్రజలు నిరుద్యోగులు**



**హోళగుంద, జూలై 14, ప్రభాతవార్త;**

మండల కేంద్రం నందు ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు ..బాబు షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మండల కన్వీనర్ షఫీఉల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీలను మరిచి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని చేశారు కూటమి ప్రాంతంలో రాష్ట్ర ప్రజలు అస్తవ్యస్తలు పడుతున్నారని ముఖ్యంగా రైతన్నలు ఎలక్షన్ ఇంద్ర చెప్పిన ఏ హామీ కూడా చేయడం లేదని రైతులకు తీవ్ర నష్టపోతున్నారని వారు తెలిపారు నిరుద్యోగులు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి 13 నెలల అయినా ఎవరు కూడా నిరుద్యోగ భృతి అందలిందలేదని నిరుద్యోగులకు కాలయాపన చేసి మభ్యపెడుతున్నారన్నారు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూడవచ్చు అన్నారు, మన జగనన్న ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తని రాబోయే రోజుల్లో గుండెల్లో పెట్టకొని చూసుకుం టారన్నారు.. గతంలో వైస్సార్సీపీ పార్టీ ఇంచార్జ్ ఇచ్చినపుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను నేను అడిగిన వెంటనే హుళగుంద టూ మార్లమడికి గ్రామానికి రోడ్డు ను వేసిన ఘనత వైస్సార్సీపీ పార్టీది అన్నారు తల్లికి వందనం పథకం కేవలం 30 లక్షల లబ్ధిదారులకు మాత్రమే ఇచ్చారు, కాని చంద్రబాబు నాయుడు గారు మాత్రం 50 లక్షల మందికి ఇచ్చాము అని అబద్దాల మాటలు చెపుతున్నారు. మా నాయకుడు వైస్ జగన్ మోహన్ రెడ్డి కుల మతల అతీతంగా వాలంటీర్స్ ద్వారా సంక్షేమ పథకలు అందించిన ఘనత వైస్ జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎక్కడ కనిపించడం లేదు, ఆయన కేవలం సినిమాలు తీయడంలో బిజీ అయ్యారు తప్ప, ప్రజలకు మంచి పాలన అందించాలని లేదు అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 13 నెలలు అవుతున్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదన్నారు వైసీపీ ప్రభుత్వం ఉన్నపుడు రైతులకు రైతు భరోసా, పంటల భీమా పథకని అమలు చేసిన ఘనత వైస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుక ప్రి అని ఇప్పుడు కూటమి నాయకులు ఇసుక ను ఇష్టనూ సారంగా అమ్ముకుంటున్నారు. 2029 లో ఆలూరు నుంచి వైస్సార్సీపీ పార్టీ ఎమ్మెల్యే గా గెలి పించి ఫస్ట్ గిఫ్ట్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి తెర్నే కల్ సురేంద్ర రెడ్డి ఎంపీపీ తనయుడు ఈసా పార్టీ సీనియర్ నాయకుడు శేషప్ప మల్లికార్జున జిల్లా ఉపాధ్యక్షులు గిరి సాదీ భాష రహమతుల్లా మల్లయ్య శిక్షావలి వైస్సార్సీపీ హనుమప్ప సర్పంచ్ తన యుడు పంపాపతి వెంకటేష్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బివీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కళాశాలలో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిసెంట

**హోళగుంద, జూలై 14, ప్రభాతవార్త;**



మద్యం మత్తులో కళాశాలలో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిసెంట్ కళాశాలకు మద్యం మత్తులో వస్తున్నాడు విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి కళాశాలలో రికార్డ్ అసిస్నెట్ తో గొడవ దిగడంతో కళాశాల నుంచి పరారైన ఘటన మండల కేంద్రమైన హోళగుంద వెలుగులోకి వచ్చింది సందర్భంగా సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు మందు తాగి కళాశాలకు వచ్చి ఏకంగా విద్యార్థుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లర్క్ గా పని చేసే వాసు ఉదయం 11 గంటల సమయంలో కళాశాలకు మందు తాగి వచ్చినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు గాదిలింగ నేసే అశోక్ కుమార్ తెలిపారు. విద్యార్థుల సమస్యలను అడిగేందుకు వెళ్లిన వారిపై నానా దుర్భసలాడుతూ గొడవకు దిగినట్లు తెలిపారు. క్లర్కు వాసు మద్యం తాగి తమతో గొడవకు పాల్పడినాడని, ఆయనను వెంటనే విధుల నుంచి తొలగించాలని , ప్రిన్సిపల్ ప్రవీణాకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మద్యం తాగి కళాశాలకు వచ్చే ఇలాంటి వ్యక్తులపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని హోళగుంద గ్రామ ప్రజలు,పెద్దలు విద్యార్థులు కోరుతున్నారు.

## కష్టాలొచ్చినా..వదలని కాడి..!

**కౌలురైతుకు బ్యాంకు రుణాలు అరకొరే:-**

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రతి పంట కాల సమయం ప్రారంభంలో ఘనంగా రైతులకు అందించే రుణం కోసం వార్షిక పద్దును ప్రభుత్వం ప్రవేశపెడుతోంది.. కానీ క్షేత్రస్థాయిలో అందించే రుణాలన్నీ బుక్ అడ్జస్ట్‌మెంట్‌లకు అనగా బ్యాంకులలోని రుణ పద్దులకు పరిమితమవుతున్నాయి.. దీంతో విదిలేక మళ్లీ అన్నదాతలు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.. వాటిని తీర్చే దారి కనబడక బలవంతంగా ఉసురు తీసుకుంటున్నారు..

**కౌలురైతుల పరిస్థితి దయనీయం:-**

కౌలురైతులు ప్రతి ప్రయోజనానికి సీసీఆర్సీ కార్డును ప్రభుత్వం మెలిక పెట్టింది..భూయజమానులకు ఈ కార్డులపై అపోహలు ఉండడంతో చాలామంది ముందుకు రావడం లేదు.. దీంతో ఉన్న కౌలురైతులకు అందించే సీసీఆర్సీ కార్డులకు చాలా తేడా కనబడుతోంది.. రుణ కేటాయింపులల్లో వీరికి 10 శాతం అందించాలని నిబంధనలు సూచిస్తున్నాయి.. కానీ రెండు సీజన్లలో కలిపి వీరికి అందించే రుణాలు మొత్తం రూ.50 కోట్లలోపే ఉండడం రుణాల విషయంలో వారి దీనస్థితిని సూచిస్తోంది..

**బీమా, నష్టపరిహారం, పంటలకు మద్దతు ధర అన్నీ ఎండమావే:-**

రైతుల ఆత్మహత్యలకు రుణభారం ఒక కారణం కాగా ప్రభుత్వం అందించే పథకాలేవీ వారి దరిచేరడం లేదు.. బీమా, పంట నష్టపరిహారం విషయంలో జరిగిన నష్టానికి అందించే సాయానికి పొంతనే ఉండదు.. మరికొంత మందికి ఆ కొద్ది సాయం కూడా అందదు..పెట్టుబడి ఖర్చులు రెట్టింపుమవుతుంటే మద్దతు ధరను మాత్రం పందో రెండోందలో పెంచి ప్రభుత్వం చేతులు దులుపుకొంటోంది.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోవడం, అప్పుల వాళ్ల వేధింపులు తీవ్ర తరమవడంతో వేరే దారిలేక ప్రాణాలు తీసుకుంటున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఎవరైనా కౌలురైతు చనిపోతే కలెక్టర్‌ను ఆ రైతు ఇంటికి పంపించి నష్టపరిహారం అందచేయించేది.. కాని నెలల్లోనే ఆ విధానానికి స్వస్థి పలికింది.. విచారణ జరిపే కమిటిలో ఉన్న ఆర్డీవో, డీఎస్పీ, వ్యవసాయ శాఖ ఏడీలు తాత్సారం చేస్తోండటం, ప్రభుత్వం వద్ద నిధులు అందుబాటులో లేకపోవడంతో ఇటీవల కాలంలో చనిపోయిన కౌలురైతుల కుటుంబాలకు ఎలాంటి పరిహారం అందలేదని తెలుస్తోంది.. ఏది ఏమైనా కౌలురైతుల పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మృతిచెందిన కౌలురైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది..

## యూరియా కోసం అవస్థలు..!

**: సొసైటీ దగ్గర బారులు తీరిన రైతులు**

**పెద్దకడబూరు, జూలై14, ప్రభాతవార్త;**



మండల కేంద్రమైన పెద్దకడబూరు సొసైటీ నందు యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు రైతులకు అవసరానికి సరిపడా స్టాక్ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు యూరియా కోసం రైతులు ఉదయం నుండి తమ పాస్ పుస్తకాలను క్యూలైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్నారు సొసైటీ ద్వారా ఇప్పటికే 100 మెట్రి టన్నులు యూరియా పంపిణీ చేశామని మరింత యూరియా తెప్పించేందుకు అగ్రికల్చర్ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు సొసైటీ కార్యదర్శి మురళీధర్ రెడ్డి విలేకరులు తెలిపారు రైతుల అవసరాల దృష్టి మంగళవారం కూడా మరో లోడు స్టాక్ వస్తుందని యూరియా గురించి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు క్యూలైన్లో వచ్చిన ప్రతి రైతుకు యూరియా అందిస్తామన్నారు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఎరువులు సొసైటీ నందు అందుబాటులో ఉంచాలని పలు గ్రామాల రైతులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చూస్తున్నారు .

## పీర్ల జాతరలో వెండి గొడుగు సమర్పణ

**ఆళ్లగడ్డ, జూలై 14, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ ఫోటో స్టూడియో సుబ్బరాయుడు అండ్ వెంకటేష్ సోదరులు కోవెలకుంట్ల మండలం కాపులపల్లె గ్రామంలో సోమవారం జరిగిన పీర్ల జాతర సందర్భంగా వారు 8 తులాల వెండి గొడుగు సమర్పించారు. అనంతరం మొక్కు తీర్చుకుని చక్కర పంచిపెట్టారు.

## గుడివాడ ఘటన పక్కా కుట్ర : వై. నాగేశ్వరరావు

**కర్నూల్ హాస్పిటల్ ,జూలై14, ప్రభాతవార్త :**



గుడివాడలో ఇటీవల జరిగిన సంఘటనలు పూర్తిగా పక్కా ప్రణాళిక కింద జరిగిన కుట్రలేనని డిసిఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ ఆరోపించారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, బి.సి సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, పార్టీ నేతలు మంచాలకట్ట భాస్కర్ రెడ్డి, ఆదాం తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బి.సిల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తోందని, అందులో భాగంగానే గుడివాడ సభలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించారని అన్నారు. పేర్ని నాని వీడియో ద్వారా వైకాపా కుట్రలు భగ్నమయ్యాయని విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బి.సిల అభివృద్ధికి కృషి చేస్తుంటే అది తట్టుకోలేని వైకాపా నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, ఇటువంటి చీలికలు తిప్పికొట్టేలా బిసి సామాజిక వర్గం టీడీపీకి అండగా నిలుస్తుందన్న విశ్వాసం తనదన్నారు.

## మోటర్ రిపేర్ చేయించి మంచి నీళ్లు అందించండి

**ఆదోని రూరల్, జూలై 14 ,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గణేకల్లు గ్రామంలో పంచాయతీ మోటార్ రిపేర్ చేయించి నీళ్లు అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శికే లింగన్న, పార్టీ మండల కార్యవర్గ సభ్యుడుబి వీరారెడ్డి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని సూపరిండెంట్ నారాయణస్వామి కి వినతి పగలడం జరిగింది. గ్రామంలో అనేక రోజులుగా పంచాయతీ మోటార్ రిపేర్ లో ఉండడం వలన నీళ్ల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేక పోయింది. కాబట్టి ఇప్పటికైనా పంచాయతీ మోటార్ రిపేర్ చేయించి నాలుగు సిస్టెన్స్ ల ద్వారా నీళ్లు అందించాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు ఎం చిరంజీవి, చిన్న వీరేష్ ఉసేని పాల్గొన్నారు.

## మోకాళ్ళపై ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

**బేతంచెర్ల, జూలై 14,ప్రభాతవార్త:**



బేతంచెర్ల నంగర పంచాయితీల పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు సిఐటియు అధ్వర్యంలో సోమవారం మోకాళ్ళపై నిరసన తెలిపారు. ఈసందర బ్ంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ జీవో నం.36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు నెలకు రూ.21 వేలు, గ్రేడ్ ప్రకారం రూ.24 వేలు చెల్లించాలని డిమాండ చేశారు. రిటైర్‌మెంట్ బెనిట్‌గా రూ.75 వేలు, మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు అఖీల్, విజయ్, జలీల్, కాశీ, నాగన్న, శ్రీను, రాజు, చందు, మద్దయ్య తతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**-ఎమ్మెల్యే బుడ్డా**

**వెలుగోడు, జూలై 14, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ఏకతాటిలో అమలుచేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సోమవారం వెలుగోడు పట్టణ ఇందిరానగర్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి అభివృది సంక్షేమం ముఖ్యమన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ప్రభుత్వం ఈకార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఈకార్యక్రమంలో అయా వీధుల్లో ఉన్న సమస్యలు ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు తదితర వాటిని తెలుసుకోవడానికి వీలుపడుతుందన్నారు. తల్లికి వందనం, ఫ్రీ వంట గ్యాస్ సిలిండర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ తదితర విషయాలను ఎమ్మెల్యే ప్రతి ఇంటివద్ద అడిగి తెలుసుకున్నారు. ప్రజలకుఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించేలా పార్టీ నాయకులకు అదేశించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, ముండ్ల శంకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, డాక్టర్ జాకీర్ ఉశేన్, అమీర్ అంజా, కలీల్, సయ్యద్, ఇంతియాజ్, ఉశేన్, చంద్ర, రాకెట్ల రామకృష్ణ, తెలుగు రమణ, జూటూరు శ్రీనివాసులు, మెడికల్ స్టోర్ రాము, సంజీవరాయ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ, జూలై14, ప్రభాతవార్త;**

ఈనెల 16వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి సోమవారం తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. మండలంలో నెలకొన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

# నాగటూరు ఎత్తిపోతల పథకం నుండి పంటపొలాలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

**– వైఎస్ఆర్‌సిపి పగిడ్యాల మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి**



**పగిడ్యాల, జూలై 14,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గపరిధిలోని నాగటూరు ఎత్తిపోతల పథకం నుండి మెట్ట పంటపొలాలకు సాగునీరు అందించడంలో రా ష్ట్రప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందనీ మాజీ జెడ్పీటిసి వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో రైతులతో ఏర్పాటు చేసిన విలేఖరు సమావేశంలో పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ జీవనాధారమైన నాగటూరు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించేందుకు రిజర్వాయరంలో పుష్కలంగా ఉన్నాయనీ, కర్నాటక రాష్ట్రంలో ఇటీవల భారీగా వర్షాలు కురవడంవల్ల తుంతభద్రనదిలో నీటికి కొరత లేదన్నారు. అయితే నాగటూరు ఎత్తితపోతల పథకంకు సంబంధించి ట్రాన్స్‌పార్మార్ ఆయిల్, కేబుల్‌వైర్ చోరికి గురికావడం జరిగిందన్నారు. మరమ్మత్తులు చేసి రైతులు సాగుచేసిన పంట పొలాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ స్కీం కింద నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలాలలోని మెట్టపొలాలలో దాదాపు 10వేల ఎకరాలలో మొక్కజొన్న సాగుచేశారన్నారు. రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకుని మరమత్తులు చేయించి పంటపొలాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవలసిని అవసం ఎంతైనా వుందన్నారు. గత ప్రభుత్వంలో నిదులు లేక పోయినా రైతులు సాగుచేసిన పంటపొలాలకు సాగునీరు అందించేందుకు వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంటు బైరెడ్డి సిద్దార్థరెడ్డి సొంత డబ్బులు లక్షలు వెచ్చించి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్తులు చేయించి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. అధికారపార్టీకి చెందిన నాయకులు పదవుల కోసం పోటీపడుతున్నారు తప్పా రైతుల సాగుచేసిన పంటపొలాలు ఎండిపోకుండా కాపాడేందుకు నాగటూరు ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేయించేందుకు ఎందుకు పాటుపడటంలేదనీ ఆయన నాగిరెడ్డి ప్రశ్నించారు. స్కీంకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్, ఆయిల్ కేబుల్ వైరు చోరీకి గురైతే ఇంతవరకు అందుకు ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఇప్పటికైన ప్రభత్వం స్పందించి మరమ్మత్తులు చేపట్టి నాగటూరు ఎత్తిపోతల పథకంపేస్ -1, పేస్ -2 నుండి మెట్టపొలాలలో సాగుచేసిన పంటలకు సాగునీరు అందించాలనీలేనిచో రైతులను సమీకించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ హెచ్చరించారు. అవసమైతే బిచ్చాటచేపట్టి డబ్బులు చేసి ప్రభుత్వానికి అందజేస్తామనీ స్పందించి ఎత్తిపోతల పథకం మెటీరిల్ తెప్పించి మరమ్మత్తులు చేపట్టి నాగటూరు ఎత్తిపోతల పథకం కింద సాగుచేసిన పంటపొలాలు ఎండిపోకుండా ఆదుకోవలసిన అవసరం ఎంతైనావుందనా మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గంగిరెడ్డి గారి బాను ప్రసాద్‌రెడ్డి, పల్లె రమేష్‌రెడ్డి, మద్దిలేటి, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు..



**ఆదోని , జులై 14, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆదోని పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా స్థానిక తిమ్మారెడ్డి బస్టాండ్ నుండి ప్రదర్శన నిర్వహిస్తూ ఆదోని విద్యుత్ డి ఈ కార్యాలయం ముందు గోపాల్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ.ఎస్. రాధాకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ, మండల, కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న,వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు మీటరు తొలగించి ఆదాని కంపెనీ వారు స్మార్ట్ మీటర్ ఇంటి నివాసాలకు బిగించడానికి వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ వారు పిలుపునిచ్చారు. గుట్టు చప్పుడు కాకుండా ముందు కార్యాలయాలకు, ఆ తదుపరి వ్యాపార సంస్థలకు, షాపులకు మీటర్లు బిగించారు. ఇప్పుడు ప్రజల, మీ అనుమతి లేకుండానే మోసపు మాటలు చెప్పి, బెదిరించి మీ ఇంటికి స్మార్ట్ మీటర్ మార్చుతున్నారు. ఈ మీటర్ వలన శాశ్వతంగా మనపై విపరీతమైన బారాలు పడతాయని వారు తెలిపారు. క్రమంగా విద్యుత్ పంపిణీ కాకుండా ఆదాని లాంటి బడా కంపెనీల చేతిలోకి వెళ్లిపోతుందని వారు తెలిపారు. స్మార్ట్ మీటర్ వలన నష్టాలు, ప్రమాదాలు గుర్తించి ప్రజలు ఆదిలోనే అడ్డుకోవాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణకు పూనుకున్నది. నిబంధనలు మార్చేసి దేశంలోనే ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్రాలను ఆదేశించింది. విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రవేట్ సంస్థలకు దారతత్వం చేయాలని హుకుం జారీ చేసిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు, అప్పులు ఎర చూపించి లొంగ తీసుకున్నదని, గత వైసిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకాలు పెట్టింది. వాటిని మార్చుతామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందని వారు తెలిపారు. ఆనాడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పిన తెలుగుదేశం నేతలే నేడు మీటర్లు బిగించాలని ఆదేశం ఇవ్వడం మోసపోరితం కూటమి ఆదేశాలతో నియంత్రణ మండలి స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు నెలవారి అద్దెలకు అవకాశం ఇస్తూ గెజిట్ విడుదల చేసిందని వారు తెలిపారు. దీన్ని ప్రజలందరూ తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, ముక్కన్న, వీరారెడ్డి, రామాంజనేయులు నాయకులు వీరేష్, శ్రీనివాసులు, నాగరాజు, మల్లయ్య, చిరంజీవి, హనుమంత రెడ్డి, వెంకటేష్, అజీమ్ ఖాన్, కృష్ణమూర్తి,నాగేంద్ర, తిక్కప్ప, గర్జప్ప,గోవిందు,అయ్యప్ప పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**కర్నూలు విద్య, జూలై 14, ప్రభాతవార్తః** కర్నూలులోని క్లస్టర్ యూనివరి స్టిటి పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషుల బి క్యాంపు నందు 1997-2000 సంవత్సర మధ్యకాలంలో బిఎస్సీ, బిఏ, బికాం, డిగ్రీ చదినటువంటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించారని క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా. కట్టా వెంకటేశ్వర్లు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత కలిసినటువంటి పూర్వ విద్యార్థులు ఎన్నో తీపి గుర్తులు నెమరువేసుకొని అనాటి రోజులను గుర్తుకు తెచ్చుకుని మిత్రులతో ఆనందంగా గడిపారు. అదేసమయంలో పూర్వ విద్యార్థులు వారి గురువులను సన్మానించుకొని వారిపై గురుభక్తిని చాటారు. ఈసందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ పాఠాలు చెప్పే టీచర్లకు తమ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉంటే అదే మాకు సంతృప్తి నిస్తుందన్నారు. అదేవిధంగా ఈకళాశాల అవిర్భావం ఎలా జరిగింది, కళాశాల యొక్క ప్రాముఖ్యత దాని స్థితిగతుల గురించి కళాశాలలో పనిచేసి రిటైర్డు అయిన పిఎం రామకృష్ణారెడ్డి సవివరంగా కళాశాల గురించి తెలియజేశారు. డాక్టర్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఈకళాశాలలో ఇక్కడ ఉన్నటువంటి పచదనం, ఎన్‌సిసి వాళ్ళ వల్లనే సాధ్యమైందన్నారు. ఎన్‌సిసిలో పనిచేసిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో పనిచేస్తున్నారన్నారు. రిటైర్డు అధ్యాపకులు ప్రిన్సిపాల్ టి సిద్దారెడ్డి, డా.జాబ్ పాల్, విద్యాసాగర్, వెంకటేశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాల సంజయ్, విజయ బృందా మేడం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నాయకంటి మద్దయ్య, రాజేష్, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ఉపంసహరించుకోవాలి

**– సీపీఎం పార్టీ నాయకుల డిమాండ్**



**మంత్రాలయం, జూలై14, ప్రభాతవార్త;** స్మార్ట్ మీటర్లను వినియోగదారులకు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.అంజిబాబు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం మంత్రాలయంలోని ఏఈ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. భవిష్యత్‌లో సెల్‌ఫోన్‌లకు, టీవీలకు రీచార్జి చేసుకునే విధానం వస్తుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఎండాకాలంలో ఒకరకంగానూ చలి కాలంలో ఒకరకంగానూ విద్యుత్ చార్జీలు వసూలు చేసే విధానం వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో పెదద ఎత్తున ఆందో ళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు ప్రాణేష్, ఆంధ్రయ, లక్ష్మన్న, సురేష్, ప్రసంగి దేవా, వీరేష్, దేవరాజ్, జగదీష్ పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో జఠిలమైన తాగునీటి సమస్య

**– నెలరోజులుగా సరఫరాకాని నీరు – అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కాలనీవాసులు**

**– సంబంధం లేనట్లుగా అధికారుల వ్యవహారం**



**మంత్రాలయం, జూలై14, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది. సుమారు నెల రోజుల నుంచి తాగునీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు రాకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ నీరు రాకపోవడంతో కాలనీవాసులు వ్యవసాయ బోర్లపై ఆధార పడుతున్నారు. స్కూటర్‌లపై, తోపుడుబండ్లపై కి.మీ. దూరం ప్రయాణించి నీటిని తెచ్చుకుంటున్నరు. గత కొద్ది రోజుల క్రితం ప్రస్తుతం ఎంపీడీఓ నూర్జహాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకి కూడా ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తీర్చాలని విన్నవించినట్లు ప్రజలు తెలిపారు. అయితే నేటి వరకు ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కూడా కాలనీకి రాలేదని, కనీసం తాగునీరు ఎందుకు రావడం లేదో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. ఇప్పటికైనా కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## హంద్రినీవా నుంచి నీటి విడుదల

**క్రిష్ణగిరి, జూలై14, ప్రభాతవార్త :** హంద్రినీవా కాలువకు మంగళవారం నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు తహసీల్దార్ ప్రకాశ్‌బాబు అన్నారు.సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిండినందున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత కొన్ని రోజుల క్రితం గేట్లు ఎత్తి క్రిందకు నీటిని విడుదల చేశారు.మంగళవారం రోజు పోతిరెడ్డిపాడు నుంచి హంద్రినీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు.కావున మండలంలోని రైతులు,గొర్రెల కాపరులు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని పిడిఎస్‌యు ధర్నా




**నందికొట్కూరు, జూలై 14, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలన్ని పరిష్కారించాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ చేసి పటేల్ సెంటర్‌లో రాస్తారోకో ధర్నా చేశారు. సోమవారం డివిజన్ అధ్యక్షుడు మమాబూబ్ అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో పిడిఎస్ నేత కామ్రేడ్ ఆది మాట్లాడుతు పెండింగ్‌లో ఉన్న రూ.6400ల కోట్లు ఫీజురియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి,మెడికల్ విద్యను ప్రైవేట్ పరం చేసే జీవో నెం. 107,108ని తక్షణమే రద్దు చేసి ఏవైతే ఏడు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తు జీవోలు విడుదల చేశారో ఆ జీవోలను ప్రభుత్వం వెనక్కి తీసుకొని ప్రభుత్వమే కాలేజీను నిర్వహించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించి మెను ప్రకారం ఇవ్వాలని ఆయన కోరారు. నాయకులు జగదీష్, శ్యాంనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరుపక్షాలకు అమోదయోగ్యమైన అవార్డులు పొందవచ్చు



**నందికొట్కూరు, జూలై 14, ప్రభాతవార్త:** మధ్యవరి త్వం ద్వారా ఇరుపక్షాలకు అమోదయోగ్యమైన అవార్డులు పొంద వచ్చునని న్యాయవాదులు తెలిపారు. సోమవారం సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాసంఘం అధ్యక్షులు ఏ.శోభారాణి ఆదేశాల మేరకు అయిదవ రోజు దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణంలో న్యాయవాదులు ఎస్.విజయలక్ష్మి, ఎం.వెంకటరమణ, యుగంధర్‌రావు అధ్యక్షతన బ్యాంక్ అధికారులకు,ఇన్సూరెన్స్ అధికారులకు, లీగల్ అడ్వైజర్లకు మధ్యవర్తిత్వం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలకు అమోదయోగ్యమైన అవార్డులు పొందవచ్చునన్నారు.అప్పీలు లేని అంతిమ తీర్పు పొంది ఇరుపక్షాలు సహేతుకమైన రాజీని పొందే అర్హత మధ్యవర్తిత్వం ద్వారా లభిస్తాయని వారు తెలిపారు. కేసుల యొక్క త్వరిత లక్ష్యం కోసం కక్షిదారుల యొక్క సంతోషం కోసం భారత సుప్రీమ్ కోర్టు వారు ఈ అవకాశాన్ని భారతదేశం అంతట అమలు అయ్యే విధంగా తీసుకొచ్చిందన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధ్యవర్తిత్వ న్యాయవాదులు తెలిపారు. పారాలీగల్ వాలెంటీర్లు శోభారాణి, హుస్సేన్ పాల్గొన్నారు.

## చైర్మన్‌గా భాధ్యతలు చేపట్టిన వైవి ప్రభాకర్‌రెడ్డి



**తుగ్గలి, జూలై 14, ప్రభాతవార్త:** మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం(బ్యాంక్)చైర్మన్‌గా వై.వి.ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్లుగా బొందిమడుగుల మోహాన్,రాంపల్లి శ్రీనువాసులు సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో మూడుసార్లు మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహాకర పరపతి సొసైటి చైర్మన్‌గా కూడా సేవలు అంధించారు. గ్రామీణ అభివృద్ధికి సొసైటి అభివృద్ధికి కట్టుబడిన నాయకుడుగా తనకున్న అపార అనుభవంతో ఒక ప్రత్యేక గుర్తింపును పొందారు.దీంతో ఆయన నాలుగవ సారి సొసైటి చైర్మన్ పదవి దక్కింది. చైర్మన్ మాట్లాడుతు వ్యవసాయదారులకు సకాలంలో రుణ సహాయం అంధించడమే తన ప్రాదమిక లక్ష్యమన్నారు.పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొసైటి సీఈవో మనోహార్‌నాయుడు, సిబ్బంది మధుసూధన్ నాయుడు,మండల అధ్యక్షుడు తిరుపతినాయుడు, చాంద్‌పీరా, షాషావలిఖాసిం, సతీష్, మాజీ సర్పంచ్ మసాలా శ్రీను, మారెళ్ళ రామయ్యయాదవ్, ప్రతాప్‌యాదవ్, రైతులు పాల్గొన్నారు.

## లోక కల్యాణార్ధం పంచమఠాలలో పూజాదికాలు



**శ్రీశైలంప్రాజెక్టు, జులై14, ప్రబాతవార్త:** లోక కల్యాణార్థం సోమవారంనాడు పంచమఠాలలో ఉదయం విశేష అబిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ఈ పూజాదికాల్లో శ్రీశైలదేవస్థానం అర్చకస్వాములు,అధికారులు పాల్గోన్నారు.ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా బీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించారు.కాగా జరిగిన విశేష పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోక కల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలత తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. అని న్ని మఠాలలో సంప్రదాయ బద్దంగా అభిషేకాధి అర్చనలు నిర్వహించబడ్డాయి.ఈ మఠాలలోని దేవతా మూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది. ఉపప్రధానార్చకులు, అధికారులు, అర్చకులు పాల్గోన్నారు.

## విధ్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి




**ఆస్పరి, జూలై 14, ప్రభాతవార్త:** రైతులకు శాపంగా మారుతున్న స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్తానిక పార్టీ కార్యాలయం నుడి విధ్యుత్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్ళి ధర్నా చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు ఇంటిలో బాగా పని చేస్తున్న మీటర్లను తొలగించి ఆదాని కంపెనీ ఇచ్చిన స్మార్ట్ మీటర్లను బిగించడానికి రావడం సిగ్గుచేటన్నారు. ఇంటి యజమాని అనుమతి లేకుండా మోసపు మాటలతో బెదిరించి మీటర్లను మారుస్తున్నారని ప్రజలు తమ నస్టాలను గుర్తించి దీనిని వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. మీటర్‌కు సెల్‌ఫోన్ పద్దతిలో ముందుగానే డబ్బులు చెల్లించి రిచార్జ్‌చేయించచుకోవాలి,ఆదానీ కంపెనీ రీడింగ్ చూస్తుందన్నారు. విధ్యుత్ దోపిడిలో టిడిపి, బిజెపి, జనసే వైసిపి అందరిది ఒకటేదారి బడా కంపెనీలకు దోచిపెట్టడమే ప్రభుత్వాల లక్ష్యమన్నారు. సిపిఎం నాయకులు రామాంజనేయులు, మసాల రవి, పెద్ద వీరభద్ర, శేఖర్, రామన్న, సల్మాన్, సుందర్‌రాజు, పురుషోత్తం, రమేష్ పాల్గొన్నారు.

## ప్రజాధనం వృదాగా.. అధికారుల తీరు అలాగే..



**నందవరం, జూలై 14, ప్రభాతవార్తః** కారకులేవరైనా కానీ ప్రజాధనం మాత్రం వృధా...ప్రభుత్వ అధికారులు తీరుమాత్రం అలగే అన్నట్టుగా ఉంది. ఈగ్రామ పరిస్థితి సంబంధిత అధికారులు కూడ ప్రభుత్వ సొమ్మేకదా పోతే పోనిలే అన్నచందంగా అధికారులు తీరు కనిపిస్తుంది. ఈఉదంతం నేటి పాలకుల తీరుకు అద్దం పడుతుందని చెప్పక తప్పదు. మండల పరిధిలోని గురజాల గ్రామంలో తాగునీటి వ్యవస్థ కోసం కొళాయిలను ఏర్పాటు చేసి వాటికి ట్యాప్‌లను బిగించకుండా మురికికాల్వలకు వృధాగా నీరు వదిలేస్తున్నారు. ఆగ్రామం కాలనీల్లో నాగులదిన్నె ఆర్ అండ్ బి రోడ్డు కూడ కొళాయిల పరిస్థితి కూడ ఇదే. ఇదేతీరు అని చెప్పవచ్చు ఆ గ్రామానికి ఏ అధికారి వెళ్లినా ఆ కొళాయిల చిత్రం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. గ్రామ పంచాయితీ కార్యదర్శి కూడ వృధా నీరు నిలిపివేయకుండా తమకేమి పట్టనట్టగా వ్యవహారిస్తున్నతీరు కనిపిస్తోందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకొని గ్రామంలో వీధి కొళాయిలకు మరమ్మత్తులుచేపట్టి తాగునీటిని వృధాచేయకుండా కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. యుఓపిఆర్డీ సందిప్‌కుమార్ వివరణ: గురుజాల గ్రామంలో కొళాయి నీరు వృధాగా పోతున్న విషయం గ్రామీణ విస్తరణ అధికారి సందీప్‌కుమార్‌ను వార్త ప్రతినిధి వివరణ కోరగా మీరు అక్కడున్న సర్పంచ్ కలిశారా, లేక పంచాయితీ సెక్రెటరీతో మాట్లాడారా అని పొంతనలేని సమాధానం ఇచ్చారు.

## శబాష్‌పురములో వైసిపి మహిళలపై దాడులు చేసిన వారిని శిక్షించాలి



**తుగ్గలి, జూలై 14, ప్రభాతవార్త:** తుగ్గలి మండలం జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని శబాష్‌పురం గ్రామంలో వైయస్సార్‌సిపి పార్టీకి చెందిన మహిళలపై దాడి చేసిన టిడిపి నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్‌యాదవ్, పార్టీ మండల కన్వీనర్ అట్లా గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు మొహారం సంధర్భంగా గ్రామానికి చెందిన వ్యక్తికి అన్నం పెడుతుండగా టిడిపి నాయకులు అనవసరంగా జోక్యం చేసుకొని వైసిపి మహిళలపై దాడులు దారుణమన్నారు. సంఘటనను పోలీసులకు తెలిపేందుకు వచ్చిన వారిపై కూడా దాడులు చేయడంతో వైసిపి కార్యకర్తలు గ్రామం వదిలి పారిపోయారన్నారు. తక్షణమే పోలీసులు స్పంధించి దాడి చేసిన టిడిపి నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని లేని పక్షంలో అంధోళనలు చేపడుతామని వారు తెలిపారు.

## దివ్యాంగులకు అంత్యోదయ అన్నయోజన రేషన్ కార్డులు మంజూరు చేయాలి



**పత్తికొండ, జూలై 14, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అర్హత కలిగిన దివ్యాంగులకు అంత్యోదయ అన్నయోజన రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిద్దార్థ వికలాంగుల పత్తికొండ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన వారు మాట్లాడుతు నియోజకవర్గంలో దాదాపు 3334 దివ్యాంగులు ఉన్నారని అందరూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారే కావున దివ్యాంగుల కుటుంభాల కొరకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. గత ఆరు నెలల నుండి పత్తికొండ ప్రభుత్వ హాస్పటల్ నందు సదరం క్యాంపు నిలిపి వేశారని దీంతో ఆదోని, కర్నూలుకు వెళ్ళడానికి దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున పత్తికొండలో సదరం క్యాంపును పునరుద్దరణ చేయాలని వారు కోరారు. సిద్దార్థ వికలాంగుల మండల సమాఖ్య అధ్యక్షుడు ఎం.శ్రీనువాసులు, సభ్యులు కే.భీరప్ప, పాండురంగడు,కె..కృష్ణయ్య పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభను జయప్రదం చేయండి



**కొలిమిగుండ్ల, జూలై 14, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని రైతు సంఘం యూనియన్‌లోని సభ్యులు, కార్మికులు, కర్షకులు బడుగ, బలహీనవర్గాలకు చెందిన పేద ప్రజలు నేడు బనగానపల్లె చేపడుతున్నటువంటి సిపిఐ ఆధ్వర్యంలో జరుగు మహాసభను జయప్రదం చేయాలని కొలిమిగుండ్ల ఎఐటియుసి యూనియన్ సభ్యులు కోరారు. ఈ మహాసభ బనగానపల్లె కొత్త బస్టాండ్ నుంచి మార్కెట్ దగ్గరలో ఉన్నటువంటి ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద మీటింగ్ జరుగునని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకునంద్యాల జిల్లా సిపిఐ సెక్రెటరీ ఎన్ రంగనాయుడు, బాబా ఫక్రుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, నియోజకవర్గ ఇంచార్జీ సిపిఐ సంజీవులు, సిపిఐ పార్టీ పెద్దలు ఈకార్యక్రమంలో పాల్గొంటారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## వర్షం కోసం ప్రత్యేక పూజలు



**కొత్తపల్లె, జూలై 14, ప్రభాతవార్తః** వర్షం కోసం సప్తనదుల సంగమేశ్వర ఆలయప్రాంగణంలోని గంగాదేవికి ఎర్రమఠం గ్రామస్థులు సోమవారం వర్షం కోసం పూజలు నిర్వహించారు. గ్రామంలో గతంలో కురిసిన వర్షాలకు రైతులు మొక్కజొన్న, పత్తిపంట తదితరపంటలు సాగుచేశారు. పంటలు సాగుచేసినప్పటి నుంచి సరైన వర్షం కురువకపోవడంతోపంటలు ఎండిపోయేపరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామస్థులంతా కలిసి వర్షం కోసం సప్తనది జలాలతో గంగమ్మ దేవికి 101 బిందెల నీటితో జలాభిషేకం నిర్వహించారు అభిషేక మంగళహారతులో వర్షంకోసం భజన చేస్తు వరుణ్ దేవుని వేడుకున్నారు. ఎర్రమఠం గ్రామస్థులు, పెద్దలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధికసాయం

**మహానంది, జూలై 14, ప్రభాతవార్తః** మండలంలోని మహానంది గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ప్రవీణ్‌కుమార్ కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ తరుపున నగదు అప్పగించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తు అనారోగ్యంతో చికిత్స పొందుతూ కర్నూలు గవర్నమెంట్ అసుపత్రిలో కోలుకోలేక మృతిచెందారు. ఈసందర్భంగా అంత్యక్రియలకు మహానంది ఆటో యూనియన్ రూ.10 వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆటో యూనియన్ నాయకులు, బీసీ సంక్షేమ సంఘ నాయకులు లక్ష్మినారాయణ చేతులమీదుగా నగదు అప్పగించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విజిలెన్స్ విస్తృత తనిఖీలు

**– 64 మెట్రిక్ టన్నుల స్టాప్‌సెల్ చేసిన అధికారులు**

**పాములపాడు రూరల్, జూలై 14, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో ఎరువుల షాపులను, పురుగుల మందుల షాపులనువిజిలెన్స్ అదికారులు విస్తృతంగా తనిఖీచేశారు. షాపుల్లో రికార్డులను స్టాక్‌ను పరిశీలించారు. ఎమ్మార్పీ దరలకు అమ్ముతున్నారా లేదా అని పరిశీలించారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్‌ప్రసాద్ విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లోభాగంగా ఆత్మకూరు డివిజన్‌లోఎరువుల షాపులను తనిఖీచేయడం జరిగిందనాన్నరు.అక్కడక్కడ కొన్నిషాపుల్లో ఓ ఫాం లేకుండా అమ్మేవాటిపై స్టాప్‌సెల్ చేశామని తెలిపారు. తిరిగి కంపెనీ ద్వారా లెటర్ తెచ్చుకుంటే అనుమతిస్తామన్నారు. కొన్ని విత్తనాలు, మందులను ల్యాబ్‌కు పంపామన్నారు. రిపోర్టు అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల కొరత లేదని గత సంవత్సరం ఇచ్చిన స్టాక్ ప్రకారం ఇప్పుడు కూడ అంతే అందించామన్నారు. ఆత్మకూరు డివిజన్‌లో మొత్తం 17 లక్షల విలువగల 64మెట్రిక్ టన్నుల ఎరువులను స్టాఫ్‌సెల్ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ శ్రీనివాసులు, ఆత్మకూరు ఏడిఏ శశికళ, మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది

**కర్నూలు విద్య, జూలై 14, ప్రభాతవార్తః** జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని త్రై సిద్దాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను తొలగించబడుతుందని సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని పెంపొందించబడుతుందని త్రైతసిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైతసిద్ధాంత భగవద్గీత గ్రంధాలను త్రైతసిద్ధాంత జ్ఞానవేదిక కర్నూలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మమతానగర్‌లో ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్దాంత ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు పోకల నాగయ్య, రాజేశ్వరీ, కృష్ణవేణి, మధువాణి, జగదీష్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని

**– ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు డిమాండ్**




**ఆలూరు, జూలై14, ప్రభాతవార్త;** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు అన్నారు. సోమవారం తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగిన ఎస్టీయూ రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి వివిధ సమస్యలపై రాష్ట్ర కార్యవర్గానికి నివేదించారు. 12వ పీఆర్సీ నియామకం, మధ్యంతర భృతి, డీఏలు, సరెండర్ లీవ్, పెండింగ్ బకాయిల మంజూరులో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వీడి ఉద్యోగులకు మేలు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. ఉద్యోగుల పదోన్నతులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశరు. ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో గ్రామకంఠం సర్వే షురూ..



**వెల్దుర్తి, జులై14, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వార్డులలో మేజర్ గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులు,సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే చేపట్టారు.ఈ సందర్బంగా ఇఓ కె.లక్ష్మీనాథ్ మాట్లాడుతూ స్వర్ణ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇంటి కొలతల వివరాలను సేకరిస్తున్నా మన్నారు. సచివాలయం అధికారులు,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి కొలతలు,ఇంటి యజమాని ఆధార్‌కార్డు, హద్దుల వివరాలను తీసుకుంటున్నామన్నారు. ఇంటి యజమానితో సంతకం చేయించుకుంటున్నామన్నారు. ఇందుకు గ్రామ ప్రజలు సహాకరించాలని ఆయన కోరారు.

# శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరం చేయండి

**: అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం కావాలి : జిల్లా కలెక్టర్**



**కర్నూలు, జూలై 14, ప్రభాతవార్త :** జిల్లాలో అంటువ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరిగేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం శానిటేషన్, సీజనల్ వ్యాధులు, టేక్ హోమ్ రేషన్ అంశాల పై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు,తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు, సిడిపిఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున శానిటేషన్ నిర్వహణను ప్రత్యేక డ్రైవ్ గా చేపట్టాలన్నారు.. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాలు, పట్టణాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇంటింటికీ చెత్త సేకరణ, డ్రైన్లను శుభ్రపరచడం, తాగునీటి పైపులైన్ల లీకేజిలు లేకుండా చేయడం, తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం కచ్చితంగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో మలేరియా కేసులు లేనప్పటికీ అక్కడక్కడ డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు నమోదు అవుతున్నందున అధికారులు అప్రమత్తం కావాలన్నారు.. వ్యాధులు ప్రబలకుండా డ్రైన్ల క్లీనింగ్, ఫాగింగ్ , డ్రై డే లాంటి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సి.బెలగల్, కృష్ణగిరి, కర్నూలు మండలంలో నమోదైన డెంగ్యూ కేసుల గురించి అధికారులతో ఆరా తీశారు... వాటర్ బార్న్, వెక్టార్ బార్న్ వ్యాధులు ప్రబలకుండా రోజు వారి పర్యవేక్షణ చేయడంతో పాటు నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఐసిడిఎస్ పిడి నిర్మల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, అదనపు డిఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, డిపిఓ భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

**: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి. సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్**



**ఆదోని, జూలై 14 ప్రభాతవార్త :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని.స్మార్ట్ విద్యుత్ మీటర్లు వద్దని అలాగే ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని అ ఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, కార్యదర్శి మల్లికార్జున అర్జీ సమర్పించుకున్నారు. ఆదోని మండలం కల్లుబావి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 203 నందు 0.17 సెంట్ల భూమి ఉండగా ఆన్లైన్ నందు 0.10 సెంట్ల మాత్రమే ఆన్లైన్లో నమోదు అయినది. దయతో విచారణ చేసి మిగిలిన 0.07 భూమినీ ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. పెద్ద కడబురు మండలం గంగులపాడు గ్రామానికి చెందిన మదర్ సాహెబ్ సంబంధించి సర్వేనెంబర్ 341 నందు 1.50 ఎకరాల భూమి ఉండగా సదురు భూమి సర్వే చేసి హద్దులు చూపవలసినదిగా అర్జీ సమర్పించు కున్నారు. ఆదోని పట్టణంలోని విజయనగర్ కాలనీ నందు సుమారుగా 350 కుటుంబాలు నివసిస్తున్నాయని, మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటిని పరిష్కరించాలని, కాలనీ కి చెందిన అనిల్ కుమార్, రాజు అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ బాలకృష్ణారెడ్డి, డిఎల్పిఓ తిమ్మక్క, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, ఆదోని డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు బాల వర్ధి రాజు, ఉప తహశీల్దారు బాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, పౌర

# పేద పిల్లల చదువులకు భరోసా కల్పించాం..!

**: తల్లికి వందనంతో తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం..! టిడిపి ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి**



**పెద్దకడబూరు జూలై 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఎంతమంది చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం డబ్బులు వేసి వారి చదువులకు సీఎం చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని దీంతో పిల్లల తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న లు అన్నారు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలో చిన్నకడబూరు గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు ఏ ఇంటికి వెళ్లి అడిగిన తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు వచ్చాయని చెప్తున్నారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు వచ్చే నాలుగేళ్లలో సంక్షేమతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప మల్లికార్జున చిన్నకడబూరు టిడిపి నాయకులు ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న కల్లు లక్ష్మన్న మహాదేవ అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# క్షతగాత్రులకుమెరుగైన వైద్యం అందించండి : మంత్రి బిసి



**నంద్యాల, జూలై 14,ప్రభాతవార్తప్రతినిధి** అన్నమయ్య జిల్లాలో లారీ బోల్తా పడిన దుర్ఘటనలో 9మంది మరణించగా మరికొంత మంది తీవ్ర గాయాలతో అసుపత్రిలో చికిత్స పొందుతున్నావారిని రాష్ట్ర రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖమంత్రి, అన్నమయ్య జిల్లా ఇంచార్జి మంత్రిఅయిన బిసి జనార్ధనరెడ్డి క్షతగాత్రులను పరామర్శివచి మృతి చెందిన వారిని మార్చురీ గదలో పరిశీలించారు. అనంతరు అయన మాట్లాడుతు లారీ దుర్ఘటనతానను ఎంత గానో బాదించిందని చెప్పారు. గాయపడిన వారికి యుద్ధప్రతిపదికన మెరుగైన వైద్యము అందాంచాని వైద్యులను అదేశించారు. రోజువారీ కూలీపనులు చేసుకునే వారు వీదిలేని పరిస్థితిలో అ లారీ పై ప్రయానించడము దరుదుష్టకరముఈ ప్రమాదము జరిగిందని చెప్పారు. బాదిత కుటుంబాలను వీలైనంతవరకు ప్రభుత్వం అదుకుంటుంది. ప్రమాద స్థలంలో సూచికలు సైన్‌బోర్డులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరము ఉంటే అర్అండ్‌బి శాఖ తరుపున అయా చర్యలు ఖచ్చితంగా చేపడతామనిభవిషతులో ఈ ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతము కాకుండా చూస్తామన్నారు.

# సేవకుడిగా మీ ఇంటికి.. ఎమ్మెల్యే కేఈ



**తుగ్గలి,జూలై 14,ప్రభాతవార్త:** ఒక నాయకుడిలా కాకుండా సేవకుడిగా మీ ఇంటి వద్దకు వచ్చానని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ప్రజలతో అన్నారు. సోమవారం మండల పరిధిలోని మారెళ్ళ గ్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మ్ఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు స్తానిక టిడిపి నాయకులు ఈడిగ వెంకట్రాముడు,దేవరింటి వెంకట్రముడుతో పాటు ఆయా గ్రమాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ వరి యోగక్షేమాలను తెలుసుకొని కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు,గిరిజన రాష్ట్ర నాయకుడు వెంకటపతి, ఎద్దులదొడ్డి శ్రీనివాస్,మిద్దె వెంకటేష్, ముక్కెళ్ళ రామచంద్ర, బొందిమడుగుల ప్రతాప్‌యాదవ్, మసాలా శ్రీను,చాంద్‌బాష,బర్మా వీరేష్,రాంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీనువాసులు, మామిళ్ళకుంట బూత్ కన్వీనర్ ఎల్లప్పయాదవ్, నల్లగుంట్ల రామాంజేయులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో మోటార్ సైకిళ్ల.. దొంగలు అరెస్టు

**: ఐదుగురు సభ్యుల అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్ ఇద్దరు ఇద్దరి కోసం గాలింపు**



**కర్నూల్ హాస్పిటల్ జూలై 13 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఇటీవల మోటార్ సైకిళ్ల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి అంతర్రాష్ట్రముఠాను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద గల అరుంధతినగర్‌లోని ఓ టైల్స్ ఫ్యాక్టరీ వెనుక ప్రాంతంలో నలుగురు ముద్దాయిలు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగాఅరెస్ట్ కాబడినవారు షేక్ బాబా ఫక్రుద్దీన్ (గాలివీడు మండలం, బురుజుపల్లి), షేక్ దాదా పీర్ (పెద్దమండెం మండలం, గుడిసీల చెరువు), చౌడగండ్ల అనీష్ (కడప జిల్లా), సుభాన్ (నంద్యాల) కాగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.ఈ ముఠా సభ్యులు కర్నూలు, నంద్యాల, గుంతకల్, అనంతపురం, నార్పాల, హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాల్లో దాదాపు 24 మోటార్ సైకిళ్ల దొంగలించి నకిలీ పత్రాలతో అమ్మకాలు చేస్తున్నట్టు పోలీసులు విచారణలో వెల్లడించారు. వారి దగ్గర నుండి దొంగిలించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ సహా పలు నకిలీ పత్రాలు, డూప్లికేట్ ఆర్సీల వివరాలు స్వాధీనం చేసుకున్నారు.దొంగతనానికి సంబంధించిన సమాచారం ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు కర్నూలు డిఎస్పీ ఆదేశాల మేరకు, స్థానిక సిఐ, ఎస్ఐలు, తదితర పోలీస్ సిబ్బంది ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందంతో సుదీర్ఘ నిఘా అనంతరం అరెస్టులు చేశారు.ఈ ఘటనపై పోలీసులు పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఈ సంఘటనలో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రెవెన్యూ రీ సర్వేఅంశాలపై ప్రత్యేక దృష్టిసారించండి

**: సమస్యల పరిస్కారములో నిర్లక్ష్యం వహించరాదు**



**నంద్యాల, జూలై 14,ప్రభాతవార్తప్రతినిధి** జుప్రజల సమస్యల పరిస్కారములో నిర్లక్ష్యం చూపరాదని అర్జీల పరిస్కారములో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్లఓని పిజిఅర్‌యస్‌హాలులో జిల్లా నలుమూలనుండి వచ్చిన ప్రజలనుండి అర్జీలును కలెక్టరు జేసి డిఅర్‌లో స్వీకరించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూప్రజా పరిస్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిస్కారంలో అదికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాఓ రెవెన్యూ రీ సర్వే అంశాలపై ఎక్కువ శాతము పిర్యాదులు రావడము జరుగు తుందని అందుకు అర్డీఓలు తహశీలుదారులు ప్రత్యేక దృష్టి సారించి పరిస్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబందిత అదికారులను కలెక్టరు హెచ్చరించారు. ముఖ్యంగాఇ అర్డిఓలుప్రతి రోజూ తహశీలుదార్లతో టెలికాన్ఫరెన్సునిర్వహించి అర్జీలుబియాండ్ ఎస్‌ఎల్‌ఎ వెల్లకుండా పరిస్కారించేలా చూడాలన్నారు. రీఓపన్ గుడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుందని కాబట్టి వాటి పరిస్కారంలో జాప్యం లేకుండా చూడాలని అదికారులను అదేశించారు. అదే విదముగా ప్రజా సమస్యల పరిస్కార వేదిక్కఉ వచ్చే విభిన్న ప్రతిబావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటుచేయడము జరుగుతుందన్నారు. అర్జీల్లోబాగంగా సర్వాయిపల్లె గ్రామకాపురస్తుడుఅయ్యన్న గారిన శ్రీనివాసులు గ్రామ పొలిమేరలో సర్వేనెంబరు 165న2లో 0.45 సెంట్లు భూమిని ఇతరులకు అన్‌లైన్ చేసి ఉన్నారని పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు. జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామానిక చెందిన శ్రీనివాసులుయ సర్వేనెంబరు 883లో 12.03ఎకరాల పొలం ఇతరులు అక్రమించడానికి చూస్తున్నారని పత్రాలను పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు. డోన్ మండలంలోని యాపదిన్నె గ్రామానికి చెందినమనోహరు సర్వేనెంబరు 420నంది 5.96ఎకరాలు విస్తర్ణము తండ్రి వారసత్వం భూమిని ఇతరులు అన్రకరమంగా రిజిస్టేషన్ చేసుకున్నారని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఇంకా 326 అర్జీలు వచ్చాయని చెప్పారు.

జూలై 21న యన్‌టిఅర్ షాదీఖాన్‌లో జాబ్ మేళ నంద్యాల పట్టణంలోని యన్‌టిఅర్ షాదీఖాన్‌లో ఎపి నైపున్యాబివృద్ధి సంస్ద అద్వర్యంలో జాబ్ మేళ నిర్వహిస్తున్నారు కార్యాక్రమంలో జిల్లా కలెక్టరు రాజకుమారి డిఅర్ఓ రామునాయక్ మున్సుపలన కమీషరు శేషన్న యస్‌డిసి రాంభూపాల్‌రెడ్డి జిల్లా గ్రామీణాబివృద్ధి అదికారిశ్రీదరరెడ్డి జిల్లా ఎంప్లాయిమెంటు అదికారి శ్రీకాంత్‌రెడ్డి హాజరు అవుతారని చెప్పారు. వీటిని సంబందించిన వాల్‌పోస్టర్లను కలెక్టరు అవిస్కరించారు.

# సింగిల్ విండో చైర్మన్ పదవిపై నేరవేరుతున్న ఆశావాహుల కళ...!?

- : ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ పీఠం ఎవరికి
- : శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ ఆశీస్సులతో త్వరలో నియామకాలు
- : పదవుల కోసం ఎదురుచూస్తున్న తెలుగు తమ్ములు
- : 5సార్లుగా సింగిల్ విండో చైర్మన్‌లుగా టిడిపి కైవసం




**ఆత్మకూరు,జూలై14,ప్రభాతవార్త:** రైతన్నలకు ప్రభుత్వం అమలు చేసే సబ్సీడి ఎరువులు, రుణాలు, అందించే విదంగా ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతన్నలకు రుణ సౌకర్యాలు కలి ్పంచే విదంగా పరపతి సంఘంలో సొసైటి ఎన్నికలను నిర్వహించే వారు. ఈ సొసైటి మొట్టమొదటిసారి ఆత్మకూరు పట్టణంలో 1964 సంవత్స రంలో ప్రారంభం మైంది. 65 నుంచి రైతులకు సబ్సీడి రుణాలు, ఎరువులు, ఇతర సేవలను అందించడం ప్రారంభించింది. ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా మొట్టమొదటిసారి టిడిపి పార్టీ నుంచి 1987లో కురుకుంద గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్‌గా జి.శివశంకర్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. 1992లో రెండో సారి చైర్మన్‌గా ఆత్మకూరు మండలం కృష్ణాపురం మద్దిగపు శేషమ్మ బాధ్యతలు చేపట్టారు. 1995లో ఆత్మకూరు పట్టణానికి చెందిన వెన్న రాఘవరెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి మాజీ మంత్రి నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా వెంగళరెడ్డి ఆశీస్సులతో చైర్మన్ పదవి చేపట్టారు. టిడిపి పార్టీ నుంచి చివరి సారిగా 1997లో ఆత్మకూరు మండలం వడ్లరామాపురం గ్రామానికి చెందిన పోరెడ్డి కృష్ణారెడ్డి చైర్మన్ పీఠం దక్కించుకున్నారు. 2005 సంవత్స రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దిగపు పుల్లారెడ్డి కృష్ణపురం గ్రామానికి చెందిన వ్యక్తి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 2013లో కాంగ్రెస్ పార్టీ నుంచి జడ్డు శ్రీనివాసరెడ్డి ఆత్మకూరు పట్టణం నుంచి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక త్రిసభ్య కమిటి చైర్మన్‌లుగా ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎన్నికల్లో కురుకుంద గ్రామానికి చెందిన కోట్ల నాగేశ్వరరెడ్డి, బి.రామచంద్రుడు, లక్ష్మన్న, 2020 సంవత్స రం వరకు బాధ్యతలు చేపట్టారు. 2021 సంవత్స రంలో మళ్లీ త్రిసభ్య కమిటి చైర్మన్ పీఠం ను కరివేన గ్రామానికి చెందిన ఎస్.సురేష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వడ్లరామాపురం బాలస్వామియాదవ్, ముష్టపల్లె ఈశ్వర్‌రావు, శ్రీపతిరావుపేట శంకరయ్యలు ఆత్మకూరు సొసైటి కమిటిలో చైర్మన్ బాధ్యలు చేపట్టారు. ఇవి ముగిసిన తర్వాత ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రస్తుతం ది జిల్లా సహకార బ్యాంకు మేనేజర్ ఎస్‌ఎండి.రసూల్ బాధ్యతలు కొనసాగిస్తున్నారు.

# సచివాలయాలు మూత.. ప్రభుత్వ సేవలకు వాత..!

**– బదిలీ అయిన సిబ్బంది..**
**గ్రామ ప్రజలకు ఇబ్బంది..**



**కోసిగి, జూలై 14, ప్రభాతవార్త** ప్రభుత్వ సేవలు సత్వరమే ప్రజలకు అందాలనే నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాలు కోసిగిలో మూత పడుతున్నాయి.. సచివాలయాలను ఏర్పాటు చేసి అందులో అన్నిశాఖలకు సంబందించిన సిబ్బందిని నియమించడం జరిగింది.. అయితే ఐదు సంవత్సరాల పాటు ఈ సచివాలయాల సిబ్బందికి ప్రొబిషన్ పూర్తి కావడంతో బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. దీంతో కోసిగిలాంటి మారుమూల ప్రాంతంలో ఉంటున్న సచివాలయాల సిబ్బంది అందరూ ఒక్కసారిగా బదిలీలు అయ్యారు.. వీరి స్థానంలో ఎవరు రాకపోవడంతో సచివాలయాల్లో సిబ్బంది లేక మూత పడుతున్నాయి.. గ్రామస్థులు ఏవైన ప్రభుత్వ పనులు చేయించుకు నేందుకు సచివాలయాలకు వస్తుండడంతో ఈ సచివాలయాలు మూత పడడం చూసి విస్తుపోతు న్నారు.. సచివాలయాల్లో సిబ్బంది లేక పోవడంతో పనుల నిమిత్తం వచ్చే వారు ఇబ్బందులు పడుతు న్నారు..కోసిగి మండలంలో 19 సచివాలయాలు ఉన్నాయి.. ఇందులో వివిధ శాఖలకు సంబందించిన సిబ్బంది విధులు నిర్వర్తిస్తుండగా వారిలో కొందరు బదిలీ అయ్యారు.. ఇక మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న 5 సచివాలయాల్లో ఉంటున్న సిబ్బంది కొందరు బదిలీ కాగా మరి కొందరు ప్రసూతి సెలవుపై, మరి కొందరు డుమ్మా కొడుతుండడంతో సిబ్బంది లేక సచివాలయాలు వెలవెలబోతున్నాయి..తెరిచినా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.. ముఖ్యంగా కోసిగిలోని 2వ సచివాలయం, 3వ సచివాలయం గత నాలుగు రోజులుగా మూత పడిందని చెప్పవచ్చు.. ప్రజలకు సత్వరమే ప్రభుత్వ సేవలను అందించే ఈ సచివాలయాలు మూత పడుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది..దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఇప్పటికైన ఉన్నతాధి కారులు స్పందించి సచివాలయాలలో సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు సక్రమంగా అందేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు..మూతపడిన సచీవాలయాలపై చర్యలు తీసుకోవాలి: ఎఐఎస్ఎఫ్.. కోసిగి మండలంలో పలు సచివాలయాలు మూత పడడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, మూత పడిన సచివాలయాలపై ఉన్నతాధికారులుచర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈరేష్ డిమాండ్ చేసారు..సిబ్బంది కొరతతో ఇబ్బందులు పాలవుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకునిఅధికారులు వెంటనే సచివాలయాల్లో సిబ్బందిని నియమించాలని కోరారు..

# కూటమి పాలనలో ముఖ్యమంత్రి పై సంతృప్తిని వ్యక్తం చేస్తున్న ప్రజలు



**కర్నూల్ హాస్పిటల్ జూలై 13 ప్రభాతవార్త :** ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సాయంత్రం నగరంలోని బుధవారపేట 14వ వార్డు నందు వార్డు ఇంచార్జి రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలొ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యం.యల్.సి బి.టి. నాయుడు, కర్నూలు పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, కార్పోరేటర్ శ్రీమతి జక్రియా అన్సా రి, కర్నూలు నగరపార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు నంద్యాల నాగేంద్ర (ఆర్య వైశ్య కార్పోరేషన్), కొంకటి లక్ష్మినారాయణ (సివిల్ సప్లైస్), పోతురాజు రవికుమార్ (మాల కార్పోరేషన్) ధరూర్ జేంస్ (మాదిగ కార్పోరేషన్), పార్లమెంట్ యువత అధ్యక్షులు యస్.అబ్బాస్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు నంది మధు గార్లతో కలిసి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బి.టి.నాయుడు, ఆకెపోగు ప్రభాకర్ గార్లు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించి సంక్షేమ పథకాల అమలు పై అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగింది. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందిచడమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కృషి చేస్తుందని గత ఏడాది కాలంలో పెన్షన్ పెంపు, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ, అన్నా క్యాంటీన్ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే మరిన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ముఖ్యమంత్రి గౌ,, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి కుటుంబ భద్రతకు ఒక శాశ్వత హామీ ఇస్తున్నారన్నారు.

# లింగాల ఎత్తిపోతల పథకం నుండి నీరు విడుదల



**పాములపాడు రూరల్, జూలై 14,ప్రభాతవార్తః** పాములపాడు మండలం లింగాల ఎత్తిపోతల పథకం నుండి నంద్యాల టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు పూజలు నిర్వహించి బటన్ నొక్కి 24 క్యూసెకు ల నీటిని విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ లింగాల, నాగంపల్లి, కొక్కెరంచ, మాడుగుల తదితర గ్రామాలకు ఈ ఎత్తిపోతల పథకం నుండి దాదాపు 4 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పంటలు ఎండిపోకుండా నీటిని విడుదల చేసినట్లు వారు తెలిపారు. రైతుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రైతులకు అన్ని విధాలుగా ఈప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు స్వాములు, కొత్తపల్లి టిడిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రవీంద్రనాథ్‌రెడ్డి, గోవిందు, మధుసూధన్‌రావు, ఏపీఎస్‌డిసి టెక్నికల్ అసిసె ్టంట్ సాంబశివుడు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**– సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**
**– టీడీపీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి**



**ఆలూరు, జూలై14, ప్రభాతవార్త;** ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. సోమవారం ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి కొట్టాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారు. వారికి టీడీపీ శ్రేణులు, గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలను ఆరా తీశారు. తల్లికి వందనం పథకం ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం డబ్బులు వచ్చినట్లు ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో దురదృష్ట పాలన కొనసాగించారని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత గత పాలకులేదనన్నారు. సీఎం చంద్రబాబునాయుడి నేతృత్వంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.